




పవని నిర్మల ప్రభావతి

సంధ్య చీకట్లు మెల్లిగా నలువేపులా అలుము కుంటున్నాయి. లాంతరు కమ్మీకి తగిలించి నమస్కరిస్తూ, తలెత్తి చూచింది పార్వతి విశ్వనాథం విసురుగా తడిక తోసుకుని వస్తున్నాడు భర్త వాలకాన్ని ఇట్టే గ్రహించ గల్గింది— వెళ్లిన పని కాలేదని. పై కండువా విసురుగా కుర్చీ చేతి మీద పడేసి వాలు కుర్చీలో వెనక్కు జేరగిలబడ్డాడు విశ్వనాథం.

మరచెంబుతో మంచినీళ్లు తెచ్చిన భార్య చేతిలో గ్లాసందుకుంటూ అడిగాడు విశ్వనాథం "పిల్లలేరీ?" అంటూ.

"పెద్ద వాడు అట్లా చేలోకి వెళ్ళికెళ్ళాడు మిగతా ఇద్దర్నీ..."

ఇక ఎలా సంభాషణ కొనసాగించాలో తోచలేదామెకు.. అయినా ధైర్యం చేసి అడిగింది "బావగారూ, అక్కయ్య, పిల్లలూ బాగున్నారా?"

"ఆ! లక్షలకు లక్షలు లాభాలు గడిస్తూ, పిల్లలు పెంచుకుని లక్షణంగా ఉన్నారు.."

భర్త కంఠస్వరంలో ఇంత కోపాన్ని ఏ నాడూ తను చూడలేదామె? అందులోనా ఆయన తోబుట్టువు విషయంలో!

"బావగా రేమన్నారు?" మెల్లిగా అడిగింది.

"ఏమంటాడు? లేదు పొమ్మన్నాడు. అందుకు [illegible] కారణాలు చెప్పాడు!"

[illegible]

"ఒదినా ? మా ఒదినా ? లక్ష్మమ్మొదినా ?" వత్తి వత్తి పలికాడు విశ్వనాథం.

విస్మయంగా చూచింది పార్వతి. భర్తకు తనడిగిన మాటలో అంత ఆశ్చర్యం ఎందుకు కలిగిందో అర్థం కాలేదు.

"ఆవిడ కూడా ఓ ఆడదనేనా నీ భావం ? కాదు కాదు. కృతఘ్నతకూ, స్వార్థపరత్వానికీ మారుపేరంటూ ఏదైనా ఉంటే అవిడే ?"

"ఛ ఛ అలా అనకండి ... ఎంతైనా ఆవిడ ఈ ఇంటి పెద్ద కోడలు."

నాలిక్కరుచుకున్నాడు. తలెత్తి భార్యవేపు చూచాడు విశ్వనాథం.

సమాధానికానుకుని కూర్చుని ఉన్నది పార్వతి. తెల్లని మెడలో నల్లపూసలు, పసుపు మంగళసూత్రపు త్రాడు తప్ప మరే ఆభరణాలూ లేవు ! కట్టుకున్న చీరె కూడ ముతకది ! తమ దారిద్ర్యానికి ఉదాహరణలా ఉంది ! ఒకప్పుడు .. ఈ విగ్రహంలోనే ఎంత మార్పుండేది ! తెల్లని నుదురు మీద పెద్ద కుంకుమ బొట్టు ఎరుపుదనంతో పోటీపడుతూ, మెడలోని కెంపుల అడ్డిగ మెరుస్తుండేది ! ఆమె శరీరపు రంగులో, తన విలువ తగ్గుతుందనే భయంతో ఎర్రెర్ర వెలవెల బోయేది. కనీసం ఆమె చేతుల కంటే పెట్టుకు ఉన్నా, మా అన్న తరిస్తుందన్నట్లు వంకీలూ, గాజాలూ చేతులకు మెరుస్తుండేవి. మూడుపేటల చంద్రహారం మెళ్ళో వెలుగుతూండేది

ఎన్నిమార్లో తనుకున్నాడు. "సాక్షాత్తు మహాలక్ష్మిలా ఉన్నావు పార్వతీ !" అని అన్నాడు కూడా

తన చేతగానితనం ఈ నాడిలాంటి స్థితి తెచ్చి పెట్టాడు.

గాఢంగా నిట్టూర్చిన భర్తవేపు చూస్తూ "ఏమిటి ?" అంది పార్వతి.

"ఆ నాడు . సరిగ్గా పదేళ్ళక్రితం ... నువ్వు చిన్నవాణ్ణి కడుపుతో ఉన్నావు నీకు గుర్తుందా పార్వతీ ?" గత స్మృతులు తొలుచుకుంటూ పోతూ, శూన్యంలోకి చూస్తూ ప్రశ్నించాడు .

"ఆ ! ఉంది !" భర్త చెప్పబోయేదేదో తనకూ తెలుసు. అనుకోకుండా తనకూ జ్ఞాపకాల తెరలు తొలగిపోతున్నాయి. ఇద్దరి ఆలోచనలూ ఒకే మార్గాన పరిగెడుతున్నాయి

ఆ రోజు

"విశ్వం, ఐదవ తారీఖు కొచ్చింది ఆఫీసు డబ్బు నాలుగువేలు వాడుకున్నాను. నాలుగు రోజుల్లో అది చెల్లించక పోతే నన్ను జైల్లో వేస్తారు తమ్ముడూ ! ఇక ఆ తర్వాత నేను బ్రతికినా చచ్చినా ఒకటే ? ఇక నీ ఇష్టం ..

నీ అన్నయ్య

జగన్నాథం"

ఉత్తరం చదువుతూనే కంపించి పోయాడు విశ్వనాథం కంగారుగా లోపలికి పరుగెత్తాడు.

తులసికోటలో సంధ్య దీపం వెలిగించి భాగంగా మెల్లిగా ప్రదక్షిణ చేస్తోంది పార్వతి తలకు పోసుకొని వదులుగా వేసుకున్న ముడిలో రెండు మందారపూలు, వంటినిండా నగలూ, కనకాంబరం రంగులో జరీనేత చీరె అదేరంగు రవిక ధరించి, సాక్షాత్తూ మహాలక్ష్మిలా ఉంది పార్వతి. మరో సమయంలో అయితే, అలాగే నిల్చుని ఎంతసేపైనా మంగళమూర్తిని వీక్షిస్తుండేవాడో విశ్వనాథం ? కాని ఈ నిముషంలో అలాంటి ఊహ కూడా లేదతనికి !

"పార్వతీ! అన్నయ్య దగ్గర్నుంచి జాబొచ్చింది... ఏం చేద్దాం? నాకేం తోచటం లేదు సుమా!"

భర్త కంగారుచూచి భయపడిందామె...... సంగతేమిటో తెల్సుకుని నిశ్చేష్టురాలైంది!

"కొత్తలేనా కాలేదు. పొట్టపోసుకుంది పరి! కనీసం ధాన్యం అమ్మి సర్దుబాటు చేద్దామన్నా మార్గంలేదు .. రొక్కమూ ఐదారువందలకంటె ఎక్కువ లేదాయె! . ఆ! ఒక్కటే ఉపాయం తోస్తోంది. ఈ ఏడు పెట్టిన ఆ రెండెకరాలు అమ్మేస్తాను.... ఆపద తొలిగితే అంతే చాలు!" తనలో తను తర్కించుకుని నిర్ణయానికొచ్చేశాడు......

"ఇప్పటి కిప్పుడు అమ్మితే ధర వస్తుందా?" పార్వతి సందేహం విశ్వనాథానికి చిరాకు కలిగించింది.

"ఇక ఎప్పుడో అమ్మి ప్రయోజన మేముంది?" భర్త మాటలు ఏదో గుమ్మాని కవతలగా విన్నాయి. తులసి తల్లికి నమస్కరించి ప్రదక్షిణలు పూర్తి చెయ్యకుండానే లోపలికి నడిచింది చిందుమూలాలు పార్వతి!

పార్వతి సందేహించినంతా అయ్యింది. రెండెకరాలూ మూడు వేలు పలికేసరికి కనాకష్టమయింది!

"బ్రతికుంటే వెధవ రెండెకరాల భూమి సంపాదించుకోలేక పోతామా? ఒక తల్లి రక్తం పంచుకుపుట్టిన మాలో అన్నయ్య కవమానం జరిగితే ఒకటే, నా కయితే ఒకటినా పార్వతి?" పిల్లలిద్దరికీ అన్నం కలిపి పెడుతున్న పార్వతి తల పంకించింది భర్తకు ధైర్యం కలిగిస్తూ!

మిగతా వెయ్యి రూపాయలూ, రూపాయికి నూర వడ్డీకి పుట్టుకొచ్చాయి!

"విశ్వం! నీ మేలు జన్మ జన్మలకూ మర్చిపోలేమురా!" చేతులు పట్టుకుని, చూపుల్లో కృతజ్ఞత వర్షిస్తుంటే జగన్నాథం అంటున్న మాటలకు ఏమిటో సిగ్గు పడిపోయాడు విశ్వనాథం.

"మరిది! నా కుటుంబాన్ని, పసుపు కుంకుమా నిలబెట్టావయ్యా! చిన్నవాడివయినా నా చెయ్యెత్తి దణ్ణం పెట్టాలనిపిస్తోంది నాయనా!" అంది లక్ష్మమ్మ వదిన!

"ఛ ఛ అలా అనకమ్మా! ఇదేమంత గొప్ప పని?" అన్నాడు విశ్వనాథం కుంచించుకుపోతూ.

ఆనందంతో ఊరికి తిరిగి వస్తూనే, మాగాణి చేసి వెళ్ళారు! ఆ దృశ్యం చూచి బొయ్యబారి పోయాడు విశ్వనాథం!

వెళ్ళేసరికి నిండు గర్భవతిలా భారంగా వంగి ఉంది పొలం! అలాటిది! ఎప్పుడు కురిసిందో వాడిపోయిన కంకులు నీళ్లతో నిండి ఉన్నాయి గింజలన్నీ రాలి, వెన్నులు నీళ్ళమీద తేలాడుతున్నాయి!

తనలానే రోదిస్తున్నారు పాటి రైతులు కయ్యా లగట్లమీద నిలబడి!

"విశ్వనాథయ్యా! అన్యాయం చేసిందయ్యా పాపిష్ఠి వాన! పిల్లదాని పెళ్ళి కుదుర్చుకున్నాను..... కుర్రాణ్ణి పట్నం పంపిద్దామనుకున్నాను పై చదువులకు. అప్పు తీర్చుకుందామనుకున్నాను.. కొంప ముంచింది బాబోయ్!"

ఇలాగే రక రకాలుగా గొంతులు మిట్టాడి రోదిస్తున్నాయి! తనెవరితో చెప్పుకుంటాడు? చెల్లెలి పెళ్లిచేసి ఏడాది తిరగలేదు. ఆ అప్పు నాలుగు వేలలో, పంట రాగానే అమ్మి, సగానికి పైగా తీరుద్దామనుకున్నాడు తను! కాని .... కాని ఏటి పొడుగునా జరిగిన సేద్యం? కమతగాళ్లకు గింజలు? తన కుటుంబానికి భుక్తి? హే భగవాన్! ఇల్లుజేరిన విశ్వనాథం మూడు రోజులు జ్వరంతో ఒళ్లు తెలియకుండా పడి పోయాడు!

మెల్లిగా పార్వతి ధైర్యం ఇస్తుంటే, ఆమె పసుపు కుంకుమలకుగానూ, వాళ్ల పుట్టింటి వాళ్లిచ్చిన రెండెకరాల్లో వచ్చిన పాలిగింజల సాయంతో కోలుకుని మనిషి కాగలిగాడు ఎలాగో!

పదిహేడేండ్లు గిర్రున తిరిగాయి! ఉద్యోగం మానేసి జగన్నాథం వ్యాపారంలోకి దిగాడు పాడి తల పిడికి, పిడి జాట్టు మడి వాడికి పెట్టి లక్షలార్జించాడు! మొదట్లో కృతజ్ఞతలు కురిపిస్తూ సానుభూతి వర్షిస్తూ, తనకై చేసిన అప్పు, అమ్మిన భూమి తానే ఇస్తానంటూ వ్రాసిన ఉత్తరాలు క్రమేణా సంచబడి, రాను రాను టక్కున ఆగిపోయాయి! ఎప్పుడేనా వెళితే ఆ సంగతి మినహా మరి అన్ని సంగతులూ మాట్లాడుతారు దంపతులు!

అతడికి సంపద వొచ్చింది. ఇక్కడ అదృష్టం కలిసి రాలేదు తెగుళ్లు, అతివృష్టి, అనావృష్టి దోషాలు! ఒక్కసారి చేసిన మేలు మరచి, అపకారమే తలపెట్టడంలో మృగాలను మించుతారు మానవులు! మానవులకంటే తానేమీ తక్కువ కాదంటుంది ప్రకృతి కూడా! ఏళ్ళు తిరిగేసరికి విశ్వనాథం జీవిత విధానమే తారుమారయ్యింది!

"పార్వతీ!" భర్త పిలుపుతో ఉలిక్కిపడింది పార్వతి. బహుశా భర్త కూడా అంతవరకే గత దృశ్యాలను మననం చేసుకుంటున్నారు కాబోలు!

"ఆ అన్నయ్య, వదిన ఏమన్నారో తెలుసా?" చెప్తున్నట్లు తల వూపింది పార్వతి.

"ఇక్కడమాత్రం ఇల్లులూ అప్పులూ లేవా నీ ఉద్దేశ్యం? పెద్దవాడా ఎదిగిన నాకిక్ బ్బాడా వాడికి ఎన్నిట్టమూ నేను జలసాలా! పిల్ల కట్నం ఇవ్వాలి. పేలంటా ఇవ్వండి ఎవరు అంతస్తుకు తగ్గట్టు డొస్తాడంటావా? లపటేమిటోరా విశ్వం! నా దగ్గరేదో డబ్బు పాతరేసి ఉందని మీ అభిప్రాయం అన్నారు అన్నయ్య. మాట్లాడ లేకపోయాను నే నాసయాన స్వార్థమేమీ కోర లేదుగదా పార్వతీ! కనీసం సాయం అయినకు అవసరానికి ఆదుకుంటాడని నా ఆశ. మన రామాన్ని వెంటనే కాలేజీలో చేర్పిస్తానని ఇక పద్దానంతో"

పార్వతి మౌనంగా ఎటుచూసింది! ఫస్టు క్లాసులో పాసై, ఇంజనీరింగ్‌లో సీటు కూడా తెచ్చుకున్నాడు పెద్దవాడు రామం! కాని ఆ చదువు సాగించ టెలా?

"ఒదినేమందో తెలుసా?" విశ్వనాథం మళ్లీ అడిగాడు......

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17


తెల్ల వెంట్రుకలను పోగొట్టును

వెంట్రుకలకు రంగుకాదు. ఆయుర్వేదము ప్రకారము అనేక భారతీయ మూలికలచే తయారుచేయబడిన "శ్యామ్ కాంతి" తెల్ల వెంట్రుకలను శాశ్వతముగ వాటి సాధారణ నలుపురంగునకు మార్చుటలో అసాధారణ శక్తి కలిగియున్నది. వెల: రూ. 10/-

Shyam Ayurved Bhawan.
No. 114, P-O. KatriSarai (Gaya)

35 ఎం. ఎం. హోమ్ సినీ ప్రొజెక్టర్

మీ యింటలోనే సినిమా చూచి ఆనందించండి. మీరు కోరిన చిత్రమును మీ గదిలో తెరమీద టార్చి లేక ఎలెక్ట్రిసిటీ సహాయంతో చూడవచ్చును. సినిమాలో



వలె పూర్తి సైజు చిత్రముల నటన, నాట్యం చూడవచ్చును. స్లయిడ్స్ కూడ ప్రదర్శింపవచ్చును. ధర: రు22-50. వి.పి.పి.చార్జి రు4-50. 20 అ॥ ఫిలిం ఉచితం. అదనపుఫిలిం గజం25 పై. స్పెషల్ ప్లీన్ గుడ్డ రు.4

Sangam Trading Co.,
Phaphala (AP-27) Aligarh.

ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్

లైసెన్సు అక్కరలేదు. అమెరికన్ మోడల్, దొంగలు, క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు, యాత్రలు, నాటకాలకు ప్రశస్తమైనది. ఆటోమేటిక్ 50 షాట్లు పేలాటు కలదు. తేలికైనది. ఇందు నుండి వెలువడు నిప్పు రవ్వలు మిమ్మును కాపాడును.




ధర: 50 షాట్లు గల నెం.33 రు.13/50 జర్మన్ మోడల్ నెం. 99 రు. 15/50. వి.పి.పి. చార్జీలు రు. 2/50. లెదర్ కేస్ రు. 3/50. అదనపు షాట్లు 100 కి రు. 5/-.

SULEKHA TRADERS (AP-13)
PHAPHALA, ALIGARH.


# కీనీడ

"ఏమందోయ్ట?"

"డబ్బాలో నాలుగు ధాళ్ళ పోసినట్లయ్యింది నాయనా మా పని! మా దగ్గరేదో బంగారం అప్పులున్నాయనీ, అవే మేము తింటున్నామనీ, అడ్డమైన వాడికీ కన్నుకుట్టు! ఎంత పెట్టు కంత గాలి......నువ్వే చెప్పు నాయనా! ఎక్కణ్నుంచి వస్తుంది ప్రతి నెలకీ డబ్బు? అంది. నోట్లో పోసుకున్న పాయసం విషంలా మారిపోయింది......పిర పారేసుకుంటున్నట్లు గ్లాసు కింద పెట్టేశాను......మళ్ళీ అదిడే అంది కాకున్న నువ్వు లేనిపోని బరువులు నెత్తి వేసుకుంటావు! ఆ మీనాక్షినీ, దాని కొడుకునూ ఉద్ధరించకుంటే ఏ దేవుడేడ్చాడు......వాళ్ళ మామావాళ్ళు బతికేవాళ్ళు కాదూ? అంది. విన్నావా పార్వతీ! చిన్న వదిన్నా కష్ట సమయంలో అలా వదిలింటే బాగుండేదిట!"

నిశ్చేష్టురాలైంది పార్వతి! ఆ మాటలు మహాలక్ష్మమ్మ అన్నదా? తను ఆదర్శయుండే అన్నదా? ఈనాటికీ తన రెండో తోటికోడలి కాలాడు ఎనుకైన దుర్విధి దృశ్యం తన కన్నుంచెముందు నిలుస్తోంది కూడా!

"మరదిగారూ! పెద్దవాడ్ని డాక్టరు కోర్సులో వేద్దామా లేదో నా రాతిలా మండిపోయింది! అసలే మీ అన్నయ్యగారికీ, మా అన్నయ్యలకూ పొందట్టుంది పంతాలతో రాకపోకలు లేవాయె! కనీసం ఈ కష్ట దశలో కూడా మా వాళ్ళ పంతాలు వదులు కోలేదు. ఈ తండ్రి లేని వాణ్ణి. ఈ చదువు పూర్తి చేయించుకుంటే... ఆ తర్వాత నా ఖర్మనాది..." మీనాక్షి వెక్కిళ్ళ అపుకోలేకపోయింది!

చిన్న వదిన దుఃఖం విశ్వనాథం హృదయాన్ని రంపపు కోత పెట్టింది! అప్పటికే తన భుజాలు అన్నీ అప్పుల క్రింద తాకట్టులో ఉన్నాయి! ఎలా గోలా సంసారం నెట్టుకు వస్తున్నాడు గుట్టుగా.

"అమ్మా పార్వతీ! మన బావగారి సంగతి నీకు తెలుసుగదా! ఎక్కడ మా బరువు వాళ్ళ నెత్తిసిన పడుతుందోనని కనీసం సుఖం కూడా చూసటంలేదు. ఆ దంపతులు... నే నీ పిల్లలిద్దర్నీ ఎలా పెంచాలో. ఏమిటో!" పాటి ఆగి ఇలా రోదిస్తుంటే కరిగిపోని స్త్రీ అంటూ ఉంటుంటే ఆమె ఆడదికాదు రాయే కావాలి!

"అక్కయ్యా! నువ్వేడుకో అమ్మా! మీ మరదిగా రేదో ఉపాయం ఆలోచిస్తారులే!" అంది ఓదారుస్తూ పార్వతి.

భవిష్యత్తువైపు భయంగా చూస్తూ, ఏమి చెయ్యటానికీ చేతకాని వయస్సులో, బిక్కిన మనస్సుతో, నిశ్చేష్టుడై కూర్చునివున్న పదిహేడేళ్ళ గోపీని......తన రక్తంలో రక్తమయిన అన్న రామనాథం కుటుంబ దీనావస్థను చూస్తూ చలించి పోయాడు విశ్వనాథం..

"వదినా! మీరు దిగులు పడవద్దమ్మా! గోపీ నా బిడ్డనుకోండి రోజునుంచి! తన తాకట్టు పెట్టయినా వాణ్ణి డాక్టరు పరీక్ష పూర్తి చేయిస్తాను......" అన్నాడు విశ్వనాథం.

ఆ సమయంలో మీనాక్షి ముఖంలో కనిపించిన కృతజ్ఞత, ఆనందం చూసి, అది అపూర్వ అనుభూతి పొందారు విశ్వనాథం, పార్వతి!

అంతే! పార్వతి మెడలోని నగలు ఒక్కొక్కటిగా కనుమరుగైపోయాయి!

"పార్వతీ! నీ నగలు గోపీ చదువుకోసం పెట్టేస్తున్నానని బాధగా ఉందా? వాడు రేపోమాపో డాక్టరై వస్తాడు......ఒకవేళ మనవాడి చదువుకు అంతగా లోటొస్తే వాడు చూసుకుంటాడులే దిగులుపడకు... .." అన్నాడొకసారి విశ్వనాథం.....

పార్వతి చిన్నగా నవ్వింది.....కానీ ఆ నవ్వులో ఏదో బాధ పడ్డట్లు వెలువడింది!

"పార్వతీ! ఈ ఏటితో వాడి చదువయిపోతుంది. నాలుగు రోజుల్లో ఫీజు కట్టాలి.....నీ మెడలో చంద్రహారం...." నసుగుతూ అడిగాడు విశ్వనాథం.

"ఈరోజు శుక్రవారం......అదీగాక మెడలో చివరగా మిగిలివున్న నగ ఇదొక్కటే......ముసలా పిల్లలున్నారు......అసుర సంధ్యవేళ......"

పార్వతి హృదయంలోని బాధ కొద్దిగా భాష రూపంలోకి వచ్చిందో లేదో పట్రుమన్నాడు విశ్వనాథం......

"ఈరోజు శుక్రవారం......రేపు శనివారం...... ఎల్లుండి ఆదివారం......ఆఖరు నగ! పిల్లలు......ఇన్ని వెధవ కారణాలు చూపించకుంటే, వాడి చదువు ఆగిపోయిందని చెప్పలేక పోతావ్! నా అన్న కొడుకు డాక్టరవుతాడోనని దురాలోచన నీకు......"

పార్వతి గుండెక్కున చంద్రహారం తీసి భర్త చేతిలో పెట్టింది!

"అలాటి ఆలోచనే నాకుంటే నాను, పట్టెడ, వడ్డాణం, వంకీలూ, గాజులూ కూడా ఏదో సాకుతో దాచి పెట్టుకునేదాన్ని......" ఆమె మాటల్లో తానన్ని నగలు త్యాగం చేసి సాధించుకున్న, తనను భర్త అలా శంకించారన్న బాధే ఎక్కువగా ధ్వనించింది.

"పార్వతీ! బాధపడుతున్నావా? కోపం మనుషుల్ని మృగంలా చేస్తుందంటారు ఇలాటిదే! ఈ ఒక్క సంవత్సరం తిన్నగా వాణ్ణి గట్టెక్కించామంటే, తర్వాత వాళ్ళ తిప్పలు వాళ్ళవి! చనిపోయిన అన్నయ్య ఆత్మ కూడా శాంతిస్తుంది. పేకూర్చిన వాళ్ళవాళ్ళమని నా ఆవేశం......బాధ పడకూ..." భర్త అంటుంటే కరిగిపోయింది పార్వతి! అప్పుడు రామం పదకొండేళ్ళవాడు!

మనసుకున్న వేగం ఎందీ దేనికీ లేదేమో! గొంతుకట్టులా వస్తున్న గత స్మృతులను బలవంతంగా నొక్కిపెట్టాలనిపించింది పార్వతికి!

"గోపీకి, వాళ్ళమ్మకూ కలిపి ఉత్తరం వ్రాశాను పదిరోజుల క్రితం.....నీసం అప్పుగానైనా ఇవ్వగలిగితే, రామం ఉద్యోగాని కొచ్చిం తర్వాత తప్పక తీరుస్తాడని కూడా వ్రాశానందులో......"

విశ్వనాథం మాటలు హాయిగా వినిపించాయి.

"జవాబు వ్రాశాడా?" కుతూహలంగా అడిగింది పార్వతి.

"ఆ! చదివి వినిపించేనా?"

"ఒద్దులెండి......వెంగళాయిలు చెప్పండి చాలు...."
ఏదో శంక ఆవరించింది.

"ప్రేమించి మరో డాక్టర్ని పెళ్లి చేసుకున్నాడుగా మన గోపీ! ఆవిడకేమో మన సాంప్రదాయాలూ, పద్ధతులూ నచ్చవట....అంతా ఇంగ్లీషువాళ్ల పద్ధతట. భార్యా భర్తలిద్దరూ స్వేచ్ఛగా హాయిగా తమ సంపాద్యంతో జల్సాగా ఉండాలేగాని, లేనిపోని బాదర బందీలూ బాధ్యతలూ వారికుండకూడదుట....అదీ ఆవిడ మతం! 'నాకూ ఆ పద్ధతే మంచిదని తోస్తోంది బాబాయ్ ఆలోచించిచూస్తే! అసలు మా అమ్మాదే నాకో పెద్ద బరువైపోయింది! ఆమె చాదస్తాలూ ఆమెవే గానీ, కాలానుగుణంగా నడుచుకోవటం చేతరాదు.... అందుకే అమ్మనూ, చెల్లాయినీ, మా మామయ్య దగ్గరికి పంపించదల్చుకున్నాను......వెళ్ళనంటోంది గానీ.....ఆవిడకేం తెల్సు మా బాధలు?' ఇదీ జవాబు. ఇక మన రామం సంగతేమీ రాయలేదు.. నేనే రాయాలా? అర్థం గావటంలేదూ?" విశ్వనాధం గాఢంగా నిట్టూర్చాడు.

అప్పుడే వాకిట్లో అడుగెట్టిన రామం, తల్లిదండ్రులవేపు నిశితంగా చూస్తూ భుజంమీద నిద్రపోతున్న చెల్లెల్ని, మంచంమీద పడుకోబెట్టి, తమ్ముణ్ణి నడిపించుకుంటూ, పెరట్లోకి వెళ్ళిపోయాడు.

అనుకోకుండా పార్వతి భర్తవేపు చూచింది. విశ్వనాథం కూడా ఎందుకో ఆవిడవేపు చూచాడు. ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి. ఇద్దరి హృదయాల్లోనూ చిక్కిరి బిక్కిరిగా, చిక్కుగా అల్లుకుని వున్న సమస్య ఒక్కటే! తెలివి తేటలూ సహనమూ, సమయస్ఫూర్తీ, అన్నీ వున్న ఈ తమ బిడ్డల భవిష్యత్తేమిటి? లక్ష్మమ్మ అన్నట్టు, తాము అనవసరంగా పరోపకారం చేసారా? హృదయ దౌర్బల్యం అలా చేయించిందా? లేక ఈనాటి ఈ పరిస్థితికి బాధ్యులెవరు? ఏదెలా అయినా ఈ పిల్లల భవిష్యత్తును తామెలా నిర్ణయించి, మార్గం నిర్దేశించాలి? ఇవే ఆ నిముషంలో ఇద్దరి హృదయాల్లోనూ రేగిన ఆలోచనలు!

"మనుష్యులు కృతఘ్నులూ, స్వార్థ పూరితులూ కావచ్చు.....కాని భావాత కాదు.....దీనికింత ఆలోచనేమిటి? మా పుట్టింటివారు నాకు పసుపు కుంకుమలకుగానూ ఇచ్చిన ఆ రెండెకరాలేగదా మనల్నింతవరకూ పోషిస్తూంది. రామాన్ని వ్యవసాయంలోకి దింపుదాం! భగవంతుడు చల్లగా చూస్తే, అదే చాలు మనకు....వీ చదువులూ, ఉద్యోగాలూ అక్కర్లేదు......" హఠాత్తుగా ఆవేశంగా అంది పార్వతి అదే నిర్ణయించేస్తూ.

విశ్వనాథం విస్మయంగా చూచాడామెవేపు

లాంతరువత్తి పెద్దదిగా ఉన్నందువల్ల కాబోలు మెల్లిగా గ్లాసు కొడిగడుతోంది. సెగ చూరి నల్లగా అవుతోంది......పార్వతి గబుక్కున లేచి వెళ్ళి వత్తి తగ్గించింది.

విశ్వనాథాని కేమిటో కెలికినట్లయ్యింది.

"పార్వతీ!"

భర్త కంఠస్వరంలోని ఆర్ద్రతకు ఉలికిపడింది పార్వతి.

"బహుశా ఈ పరిస్థితులన్నిటికీ కారణం చాలావరకూ నేనే! కదూ? నీకూ, నీ బిడ్డలకూ అన్యాయం చేసానని నన్ను ద్వేషిస్తున్నావు కదూ?"

భర్త కనుకొలకుల్లో నిలిచిన నీటి బిందువులు ఆమె హృదయాన్ని తొలిచి వేస్తున్నాయి.

"లేదు.....లేదు.....అలా ఎన్నటికీ అనుకోవద్దు......మీరు......మీరు ఈ దీపంలాంటివారు."

ఆశ్చర్యంగా చూచాడు విశ్వనాథం నమ్మలేనట్టు.

అతడి హృదయాన్ని గ్రహించి మళ్లీ అంది పార్వతి.

"అవును. నిజంగానే చెబుతున్నాను. వెలుగు నివ్వటమే దీపం స్వభావం. ఆ వెలుగు సాయంతో తమ తమ పనులు చేసుకుని, ఆ దీపాన్ని ఆర్పివేయటం మానవ నైజం! అందరికీ వెలుగునిచ్చే దీపం చుట్టూరా క్రీనీడ ఉండటమూ సహజమే! అయితే ఆ నీడే దీపానికి తోడునీడ కూడా! తన చుట్టూ క్రీనీడ మాత్రమే ఉందని దీపం వెలుగు నివ్వటం మానుకుంటుందా?"

విశ్వనాథం తప్త హృదయానికి పార్వతి మాటలు పన్నీటి జల్లులా తోచాయి. ★